క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో రాజశ్యామల హోమం



హోమంలో పాల్గొన్న బాలసాయి ట్రస్ట్ సభ్యులు, భక్తులు

కర్నూలు కల్చరల్: భగవాన్ బాల సాయిబాబా ఆరాధనను పురస్కరించుకొని ప్రత్యేక పూజ లు, హోమాలు నిర్వహించారు. బాలసాయి మం దిరంలో బుధవారం ఉచితంగా 150 మంది జం టలతో అభిషేకాలు, మహా రుద్రహోమం, నవ గ్రహ హోమాలు, రాజశ్యామల హో మాన్ని వేద పండితులు జరిపించారు. సాయి భజనలు నిర్వ హించారు. బాలసాయి విదేశీ, స్వదేశీ భక్తులు పూజల్లో పాల్గొన్నారు. భక్తులకు అన్నప్రసాద విత రణ చేశారు. బాలసాయి ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రామారావు, సభ్యులు పాల్గొన్నారు.

విజేతలకు అభినందన



కాంస్య పతకం సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

కర్నూలు (టౌన్): ఈనెల 16, 17 తేదీల్లో నం ద్యాల జిల్లా చిన్న చెరువులో నిర్వహించిన స్టేట్ లెవల్ డ్రాగన్ బోట్ చాంపియన్‌షిప్ పోటీల్లో ఉస్మానియా కళాశాల విద్యార్థులు కాంస్య పతకం సాధించారు. పతకాలు సాధించిన నాగర్జున, సాహుల్, సుదర్శన్‌లను బుధవారం కళాశాలలోని తన చాంబర్‌లో ప్రిన్సిపాల్ సయ్యద్ సమీయుద్దీన్ ముజమిర్ అభినందిం చారు. ఫిజికల్ డైరెక్టర్ ప్రకాష్ ఉన్నారు.

నేడు సీ.క్యాంపు రైతుబజారు బంద్

కర్నూలు(అగ్రికల్చర్): కర్నూలులోని సీ.క్యాంపు రైతుబజారుకు ఈ నెల 28న సెలవు ప్రకటి ం చినట్లు ఎస్టేటు అధికారి హరీష్‌కుమార్, హార్టిక ల్చర్ కన్సల్టెంటు శివకుమార్ తెలిపారు. రైతు బ జారుకు ఇటు వినియోగదారులు, అటు రైతుల నుంచి తాకిడి ఎక్కువగా ఉన్నందున పారిశుద్ధ్య లోపం తలెత్తకుండా శానిటైజ్ చేస్తున్నట్లు తెలి పారు. ఈ మేరకు గురువారం బంద్ చేస్తు న్నట్లుగా ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం నుంచి యథావిధిగా రైతుబజారులో క్రయవిక్ర యాలు జరుగుతాయని పేర్కొన్నా రు. రైతులు, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ప్రకృతి పరిరక్షణ్ యాప్‌ను వినియోగించుకోవాలి

కర్నూలు (టౌన్): ప్రకృతి పరిరక్షణ్ మొబైల్ యాప్‌ను ప్రజలు వినియోగించుకోవాలని ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ వై.స్వర్ణలత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యాప్ ద్వారా ప్రజలకు ఆయుర్వేద వైద్యంపై అవగాహన కలుగుతుందన్నారు. వచ్చే నెల 25వ తేదీ వరకు ప్రభుత్వ ఆయుర్వేద ఆసు పత్రుల్లో అవగాహన కార్యక్రమాలు ఉం టాయని తెలిపారు. శరీర తత్వం, దినచర్య, రుతు చర్య, వ్యాధుల నివారణకు తీసుకోవా ల్సిన జాగ్రత్తలు ఉంటాయని తెలిపారు.

1న పీఆర్‌టీయూ సమావేశం

కర్నూలు కల్చరల్: కర్నూలు నగరంలోని ప్రభుత్వ టౌన్ మోడల్ హైస్కూల్‌లో పీఆర్‌టీ యూ జిల్లా కౌన్సిల్ సమావేశం డిసెంబర్ 1వ తేదీన నిర్వహించనున్నట్లు ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎన్‌వీ కృష్ణారెడ్డి,ప్రధాన కార్య దర్శి ఎస్.రామకృష్ణ తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జిల్లా కౌన్సిలర్లు హాజరు కావాలని కోరారు.

బాలికలకు ఉచిత నర్సింగ్ విద్య

కర్నూలు(అర్బన్): నగరంలోని న్యూ కృష్ణానగర్ ఆదర్శ మల్టీపర్పస్ హెల్త్ వర్కర్స్ ట్రైనింగ్ ఇనిస్టి ట్యూట్‌లో బాలికలకు ఉచితంగా నర్సింగ్ విద్యను అందిస్తున్నట్లు కరెస్పాండెంట్ ఈ పద్మా కర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంట ర్మీడియెట్ ఏ గ్రూప్‌లోనైనా ఉత్తీర్ణులైన విద్యార్థి నులు దరఖాస్తు చేసుకునేందుకు హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనరేట్ ఈ నెల 30వ తేదీ వరకు గడువును పొడిగించిందని పేర్కొన్నారు. జిల్లాలో నర్సింగ్ విద్యపై ఆసక్తి, అర్హత ఉన్న విద్యార్థినులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశం పొందిన విద్యార్థినులకు ఉచిత విద్యతో పాటు హాస్టల్ వసతి ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలకు సెల్ 9848352725 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

నూతన నియామకం

కడప రూరల్: రాష్ట్ర మాలమహానాడు రామాజీ ఇమ్మానియేల్ వర్గం రాయలసీమ మహిళా అధ్య క్షురాలిగా బండి నీతును నూతనంగా నియమిం చారు. కడప నగరంలోని వైఎస్సార్ మెమోరియ ల్ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన కార్య క్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తాళ్లపాక వినోద్‌కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న కాలంలో తమ వర్గం గ్రామ, మండల, జిల్లా స్థాయిలో మరింత చురుగ్గా పనిచేసేందుకు నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. ఆ సం ఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటరమణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినయ్ సాగర్, రాష్ట్ర జాయిం ట్ సెక్రటరీ ఉల్లి కిరణ్, రాయలసీమ అధ్యక్షుడు మేకల ఓబులేసు, రాయలసీమ సోషల్ మీడియా అధ్యక్షుడు సీకే కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రచనా 'దీక్షితుడు'

- 13వ ఏట నుంచే సాహిత్య రచనలు చేస్తున్న బాల రచయిత
- ఇప్పటికే రెండు ఆంగ్ల కథల పుస్తకాల ప్రచురణ
- తల్లి చెప్పే కథలనే స్ఫూర్తిగా తీసుకొని రచనలు



జ్ఞాన దీక్షిత్ రచించిన పుస్తకాలు



జ్ఞాన దీక్షిత్ రచించిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కరెస్పాండెంట్ రాజశేఖర్, తదితరులు

కర్నూలు కల్చరల్: చిన్నతనం నుంచే తల్లి చెప్పే కథలను ఆసక్తిగా వినడం ఆ చిన్నారికి ఎంతో ఇష్టం. అప్పటి నుంచే కథల పట్ల, కథా పఠనం పట్ల అభిరుచి పెంచుకున్నాడు. అలా కాకతా ళీయంగా ప్రారంభమైన ఈ ప్రక్రియ రచనలు చేసేందుకు స్ఫూర్తినిచ్చింది. దానికి తోడుగా తనకు విజ్ఞాన శాస్త్రం బోధించిన ఉపాధ్యాయుడు డాక్టర్ స్వరూప్ సిన్హా చేసిన రచనలు చదవడం. ఆయన నుంచి ప్రేరణ పొందడంతో రెండు పుస్తకాలు రచించారు కర్నూలు ఏక్యాంప్ మాం టిస్సోరి పాఠశాలలో పదో తరగతి చదువుతున్న జ్ఞాన దీక్షిత్. ఈ బాల రచయిత గురించి మరిన్ని విషయాలు తెలుసుకుందాంకౌమారంలో కలం పట్టిన రచనలు జీఎస్టీ ప్రాక్టీషనర్ వేణుగోపాల్, ఉపాధ్యాయురాలు దీప దంపతుల కుమారుడు జ్ఞాన దీక్షిత్ ఏక్యాంప్ మాంటిస్సోరి పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. చిన్నారి పొన్నారి చిరుత కూకటి నాడే ఎన్నో రచనలు చేశాను అని కవి సార్వభౌముడు శ్రీనాథుడు చెప్పుకున్నట్లుగా జ్ఞాన దీక్షిత్ 13 ఏళ్ల వయసులోనే 8వ తరగతిలో తన మొదటి రచనను ఆంగ్ల మాధ్యమంలో మొదలు పెట్టాడు. చదువులో ఉన్నతంగా రాణిస్తూనే ప్రవృత్తిగా రచనలు చేయడంతో అంద రిచేత ప్రశంసలు అందుకుటున్నాడు. మొదటగా 'కిడ్నాప్' అనే ఫిక్షనల్ స్టోరీతో రచనలు ప్రారంభిం చాడు. తన రెండవ కథ 'మ్యాజికల్ స్టోన్స్' పేరుతో ఫిక్షన్ ఆధారంగా రచన చేశాడు. ఈ రెం డు పుస్తకాలు ప్రచురితమై పాఠకులకు అందుబా టులోకి వచ్చాయి. నవంబర్ 14వ తేదీ బాలల దినోత్సవం రోజున పాఠశాల కరస్పాండెంట్ రాజశేఖర్, ప్రధానోపాధ్యాయుని రమాజ్యోతి, కో-ఆర్డినేటర్ కల్పన పుస్తకాన్ని ఆవిష్కరించి బాల రచయితను అభినందించారు.

సామాజిక అంశాలు ఇతివృత్తంగా రచనలు

సాహిత్య రచనలతో సమాజాన్ని చైతన్య పరచవ చ్చనే గురువుల మాటలు, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో రచనలు చేయడం ప్రారంభిం చాను. ఆంగ్లంలో 'కిడ్నాప్', మ్యాజికల్ స్టోన్స్' ఫిక్షనల్ స్టోరీలతో రెండు పుస్తకాలు రాశాను. భవిష్యత్తులో వివిధ సామాజిక అంశాలను ఇతి వృత్తంగా తీసుకుని రచనలు చేయాలన్నదే నా లక్ష్యం.

– జ్ఞాన దీక్షిత్, పదో తరగతి విద్యార్థి

ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి



అవగాహన కల్పిస్తున్న ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందం

కర్నూలు: చలికాలంలో ప్రజలు తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలపై ఏపీఎస్పీ కర్నూలు రెండవ బెటాలియన్ ఎస్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది విద్యార్థు లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కర్నూలు శివారులోని ఇండస్ స్కూల్, అశోక ఉమెన్స్ ఇంజినీరింగ్ కాలేజీలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అసి స్టెంట్ కమాండెంట్ మహబూబ్ బాషా, హెచ్ ఎం మీనాక్షి, స్కూల్ డైరెక్టర్ రాజశేఖర్, సీతాఓ విల్సన్‌తో పాటు ఆర్‌ఎస్‌ఐ మహీంద్ర నాయక్ కార్యక్రమానికి హాజరయ్యారు. వరదలు, సునామీ, భూకంపాలతో పాటు చలికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై 'డెమో' ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించి అప్రమత్తంగా ఎలా వ్యవహరించాలో పలు సూచనలు చేశారు.

పూలే, అంబేడ్కర్ కృషితోనే అందరికీ విద్య



పూలే, అంబేడ్కర్ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న దృశ్యం

కర్నూలు(సెంట్రల్): జ్యోతిరావుపూలే, అంబేడ్కర్ ఆలోచన విధానాలతో సమాజంలోని ప్రజలదరికీ విద్య అందుతోందని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం డీ ఆనంద్‌బాబు పేర్కొన్నారు. బుధవారం బీక్యాం పు జూనియర్ కళాశాలలో రాజ్యాంగ ఆవిర్భావ వజ్రోత్సవాల్లో భాగంగా పూలే, అంబేడ్కర్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి మనిషి విద్యతోనే ఉన్నతంగా ఎదుగుతారని భావిం చిన మహానుభావులు పూలే, అంబేడ్కర్ అని, వారి ఆశయాలను కొనసాగించేందుకు సమాజం తోడ్పా టు అందించాలని కోరారు. ఎస్‌ఎఫ్‌ఐ నగర కార్య దర్శి సాయి ఉదయ్, నగర సహాయ కార్యదర్శి ఆర్య న్, మధు, మూర్తి, ప్రిన్సిపాల్ షీలా పాల్గొన్నారు.

సాయంత్రం ఓపీ తప్పకుండా నిర్వహించాలి



సీఎస్ఆర్‌ఎంఓతో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టి నరసమ్మ

కర్నూలు (టౌన్): కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసు పత్రిలో సాయంకాలం ఓపీ తప్పనిసరిగా నిర్వహిం చాలని వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.చిట్టి నరసమ్మ స్పష్టం చేశారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని ఓపీ బ్లాక్, క్యాజువాలిటీని తనిఖీ చేశారు. అలాగే ఆర్థో, జనరల్ మెడిసిన్, సర్జరీ విభాగాల ఓపీలను, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రిన్సి పాల్ మాట్లాడుతూ.. ఆయా విభాగాల్లోని ఓపీలలో ప్రొఫెసర్లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు విధిగా ఉండాల న్నారు. ఇన్వెస్టిగేషన్ రాసిన ప్రతి పేషెంట్‌ను చూసి వెంటనే చికిత్స అందించేలా చూడాలన్నారు. సీఎస్ ఆర్‌ఎంఓ డాక్టర్ వెంకటేశ్వరరావు, అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శివబాల నాగాంజన్ ఉన్నారు.

ఆటో డ్రైవర్లపై అనుచిత వ్యాఖ్యలు తగదు



మాట్లాడుతున్న కె.ప్రభాకర్

కర్నూలు(సెంట్రల్): తాడిపత్రి టీడీపీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకరరెడ్డి ఆటోడ్రైవర్లనపై చేసిన వ్యాఖ్యలు దారుణం అని, ఆయన వ్యాఖ్యలను ఉపసంహరిం చుకొని క్షమాపణ చెప్పాలని ఏపీ ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె.ప్రభాకర్ డిమాండ్ చేశారు. బుధవారం కార్మిక, కర్షక భవ న్‌లో కర్నూలు మండల ఆటో డ్రైవర్ల సమావేశం శ్రీ రామ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్ల వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పడం దారుణమన్నారు. ఆయన బస్సులు,లారీల వల్ల ప్రమాదాలు జరగవా అని ప్రశ్నించారు. ఉద్యోగాలు లేక ఎంతో మంది యువకులు ఆటోలు నడుపుకుంటూ జీవనం సాగి స్తున్నారని, అలాంటి వారిపై లేనిపోని ఆరోపణలు చేయడం తగదన్నారు. జేసీ వ్యాఖ్యలను ఉపసంహ రించుకోకపోతే, ఉద్యమాలకు దిగుతామని స్పష్టం చేశారు. నాయకులు మహ్మద్, చిన్న కంగా ల్, ప్ర సాద్, పెద్దయ్య, షేక్షా, హనుమంతు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల కోసం ధర్నా



ఆందోళన చేపట్టిన సీపీఐ నాయకులు

కర్నూలు(సెంట్రల్): పట్టణాల్లోని పేదలకు 2 సెంట్ల ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ సీపీఐ ఆందోళనకు దిగింది. బుధవారం నగరంలోని 46, 48, 50, 53వ సచివాయాల ఎదుట ఆ పార్టీ నేతల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఇళ్ల స్థలాలతో పాటు నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని అడ్మిన్లకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబునాయుడు ఎన్నికల హామీ మేరకు పట్టణంలోని నిరుపేదలకు రెండు సెంట్ల ఇంటి స్థలంతోపాటు రూ.5 లక్షల రూపాయలు నిర్మాణం కోసం మంజూరు చేయాలన్నారు. కూటమి ప్రభుత్వ ఏర్పడి 6 నెలలు కావొస్తున్నా ఒక్కరికీ ఇం టి స్థలం ఇవ్వలేదని వాపోయారు. కార్యక్రమంలో సి.మహేష్, పార్థసారథి, కుమార్‌రాజా, సులోచ నమ్మ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

కర్నూలు నగరంలోని గోకారి కాలనీ, పరిదెంపాడు గ్రామవాసులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరుతూ బుధవారం సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయ కులు మంత్రి టీజీ భరత్‌కు వినతిపత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నగర కార్యదర్శి వెంకటస్వామి మాట్లాడుతూ.. నగర శివారు జొహ రాపురం సమీపంలోని గోకారి కాలనీలో మూడు సంవత్సరాలుగా 100 కుటుంబాలు గుడిసెలు వేసు కొని జీవనం సాగిస్తున్నాయన్నారు. అలాగే పరిదెం పాడులో 30 ఏళ్ల నుంచి 200 మంది పేదలు ఇళ్ల పట్టాల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. ఆయా కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్, మౌలాలీ, దామోదర్, రమణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇష్టారాజ్యంగా ఎర్రమట్టి తవ్వకాలు





నూతనపల్లెలో సర్వే నంబర్ 200లో ఎర్రమట్టి తవ్వకాల దృశ్యం, సర్వే నంబర్ 180లో మట్టి తరలింపు

కర్నూలు (రూరల్): కర్నూలు మండల పరిధిలోని నూతనపల్లె, బి.తాండ్రపాడు, దిన్నెదేవరపాడు గ్రామాల్లో ఎర్రమట్టి తవ్వకాలు ఇష్టారాజ్యంగా సాగు తున్నాయి. అక్రమార్కులు కొండలను పిండి చేస్తున్నా పట్టించుకునే అధికారులు కరువయ్యారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దిన్నెదేవరపాడు గ్రామంలో అత్యధికంగా ప్రభుత్వ భూములు ఉన్నాయి. నిత్యం ఎర్రమట్టి తవ్వకాలు జరుగుతూనే ఉంటాయి. 396 సర్వే నంబర్‌లో తవ్వకాలు మితిమీరాయి. అధికార పార్టీ నాయకుల అండదండలతో అనుచరులు ఎర్ర మట్టిని కొల్లకొడుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. తప్పదు అన్నట్లుగా అప్పుడప్పుడు మైనింగ్ శాఖ అధికారులు దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. కొన్ని రోజుల తర్వాతే అదే వ్యక్తులు మళ్లీ అదేప్రాంతంలో తవ్వకాలు చేపడుతున్నతీరు ఇందుకు బలం చేకూర్చు తుంది. అదేవిధంగా నూతనపల్లె సర్వే నంబర్ 200, 180లోనూ ఎర్రమట్టి అక్రమ రవాణా కొనసాగుతూనే ఉంది. అసైన్డ్ పట్టా భూముల లబ్ధిదారులకు తులమో, ఫలమో ముట్టజెప్పి అగ్రిమెంటు చేసుకుని మరీ ఎర్రమట్టి తవ్వుతున్నారు అక్రమార్కులు. ఆయా గ్రామాల వ్యక్తులు ప్రశ్నిస్తే భూమి చదును అంటూ మభ్యపెడుతున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అసైన్డ్ భూములు సాగుకే వినియోగించాలి. ఇందుకు విరుద్ధంగా ఇతరులు మట్టి తవ్వకాలు చేపడుతూ సొమ్ము చేసుకుంటున్నారు. కర్నూలు నగర సమీప వెం చర్లు, ఇతరత్రా అవసరాలకు ఎర్రమట్టి టిప్పర్ రూ.4 వేలు నుంచి రూ.5 వేలు చొప్పున విక్రయిస్తూ పకృతి సంపదను కొల్లకొడుతున్నారు అక్రమార్కులు. హంద్రీ నీవా కాలువ వెంట దిగువపాడు, గార్గేయపురం, నూతనపల్లె, పి.రుద్రవరం గ్రామాల పొలిమేరల్లో మట్టి తవ్వకాలు సాగుతూనే ఉన్నాయి. ఎర్రమట్టి తవ్వకాల విషయం రెవెన్యూ అధికారుల దృష్టికెళ్లినా స్పందన లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మార్కెట్ కమిటీ ఉద్యోగులకు వేతనాల్లేవ్ !

- అక్టోబరు నెల వేతనాలు ఇంతవరకు అందని వైనం
- మొదటిసారిగా మార్కెట్ కమిటీ ఉద్యోగులకు దుస్థితి
- ప్రభుత్వానికి ఆదాయం తెస్తున్నా వేతనాలు మాత్రం రావడం లేదని ఆందోళన

కర్నూలు(అగ్రికల్చర్): వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉద్యోగులకు అక్టోబరు నెల వేతనాలు ఇంతవరకు అందలేదు. గతంలో మార్కెట్ కమిటీ ఉద్యోగులకు వేతనాల చెల్లింపు సకాలంలో జరిగేది. అయితే ఎప్పుడూ లేని విధంగా అక్టోబరు నెల వేతనాలు నవంబరు నెలలో 27 రోజులు గడిచినా అతీగతీ లేక పోవడం పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ పరిస్థితి ఏ ఒక్క మార్కెట్ కమిటీ ఉద్యోగులకో కాదు.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మార్కెట్ కమిటీ ఉద్యోగులదీ ఇదే పరిస్థితి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 15 మార్కెట్ కమిటీలు ఉన్నాయి. మార్కెట్ కమిటీ ఉద్యోగులు ప్రతి నెలా వ్యవసాయ ఉత్పత్తుల క్రయ విక్రయాలపై ఒక్క శాతం ఫీజు వసూలు చేస్తున్నారు. ప్రతి మార్కెట్ కమిటీ రూ.లక్షల్లో ఫీజు వసూలు చేస్తుంది. ఏ రోజు వసూలు చేసిన ఫీజు అదే రోజు సీఎఫ్‌ఎంఎస్ ద్వారా ప్రభుత్వానికి చేరుతుంది. ప్రభు త్వానికి ఆదాయాన్ని ఇచ్చే వాటిలో మార్కెట్ కమిటీలు కూడా ఉన్నాయి. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత అక్టోబరు నెల వేత నాల కోసం మార్కెట్ కమిటీ ఉద్యోగులు ఎదురు చూడాల్సి వస్తోంది. మరో రెండు రోజులు గడిస్తే నవంబరు నెల వేతనాలు కూడా అందుకోవాల్సి ఉం ది. అయితే అక్టోబరు నెల వేతనాలే ఇంకా లేకపోవడ ంతో ఉద్యోగులు కుటుంబ పోషణ, ఈఎంఐల చెల్లిం పులు, విద్యార్థుల ఫీజులు, మెడికల్ బిల్లుల కోసం అప్పులు చేయాల్సి వస్తోంది. మార్కెట్ కమిటీ ఉద్యో గులకు సంబంధించిన పీడీ ఖాతా కూడా ఖాళీగా ఉన్నట్లు తెలుస్తోంది. 2014నుంచి 2018-19 వరకు అధికారంలో ఉన్న టీడీపీ ప్రభుత్వం సీఎఫ్‌ఎంఎస్ విధానాన్ని అమలులోకి తెచ్చింది. నాటి నుంచే మా ర్కెట్ కమిటీ ఉద్యోగులు సకాలంలో వేతనాలు పొం దని పరిస్థితి ఏర్పడింది. మొదటిసారిగా నెల రోజు లవుతున్నా జీతాలు పొందలేని పరిస్థితి నెలకొంది. మార్కెట్ కమిటీఉద్యోగులకు సీఎఫ్‌ఎంఎస్ గ్రీన్ చాన ల్ ద్వారా చెల్లిస్తారు. ప్రభుత్వం వద్ద నిధులు లేకపోవ డం వల్ల వేతనాలు పొందలేక పోతున్నారు.ఇప్పటికై నా ప్రభుత్వం చొరవ తీసుకొని తమకు వేతనాలు చెల్లి ంచాలని మార్కెట్ కమిటీ ఉద్యోగులు కోరుతున్నారు.

ఆర్‌యూసీఈలో వాగ్వాదం

కర్నూలు కల్చరల్: రాయలసీమ విశ్వవిద్యా లయం ఇంజినీరింగ్ కళాశాలలో వాగ్వివాదం చోటు చేసుకుంది. మంగళవారం ఆర్‌యూసీఈ వద్ద కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హరిప్రసాద్‌రె డ్డితో ఒక టీచింగ్ ఫ్యాకల్టీకి సపోర్ట్‌గా విద్యార్థి సంఘం నేత, పీజీ విద్యార్థి ఘర్షణ పడ్డారు. ఎన్నేళ్లయినా ఇక్కడే ఉంటావా పదవికి రాజీనామా చేసి వెళ్లిపో అంటూ వాదించాడు. అదే సమయంలో పరీక్ష కేంద్రాన్ని పరిశీలించేం దుకు వర్సిటీ ఇన్‌చార్జ్ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఎన్‌టీకే నాయక్, రిజిస్ట్రార్ డాక్టర్ విజయ కుమార్ నాయుడు అక్కడికి వచ్చారు. వారి ఎదురుగా కూడా దుర్భాషలాడుతూ సాయం త్రంలోగా వెళ్లిపోవాల్సిందేనన్నారు. వాదనకు దిగిన విద్యార్థి నేతను వారిస్తూ ఏదైనా సమస్య ఉంటే లిఖిత పూర్వకంగా ఇవ్వాలని అక్కడి నుంచి పంపించి వేశారు. ప్రిన్సిపాల్‌తో మాట్లాడి విషయాన్ని తెలుసుకున్నారు.

మరోసారి వాగ్వాదం: బుధవారం మరోసారి ఆ విద్యార్థి ప్రిన్సిపాల్‌తో ఇష్టానుసారంగా మాట్లా డుతూ.. నువ్వు ఇంకా వెళ్లిపోలేదా ఇక్కడి నుం చి వెళ్లిపోవాల్సిందేనని హెచ్చరించినట్లు తెలి సింది. నువ్వు ఎవరికి చెప్పుకున్నా నిన్ను వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించినట్లు సమాచారం.రెం డు రోజు లుగా జరుగుతున్న పరిణామాలకు మనస్తాపా నికి గురైన ప్రిన్సిపాల్ విషయాన్ని వర్సిటీ వీసీ, రిజిస్ట్రార్‌ల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. జిల్లా ఎస్పీకి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు సమాచారం. వర్సిటీలో రక్షణ లేదు, విధులు నిర్వహించలేని పరిస్థితి నెలకొంది, వర్సిటీ ఉన్నతాధికారుల నుంచి సైతం సపోర్ట్ లేదనే విషయాలు ఫిర్యాదులో పేర్కొనట్లు తెలిసింది.

మంత్రి లోకేష్ దృష్టికి.. కళాశాలలో రెండు రోజులుగా జరుగుతున్న ఘటనలు రాష్ట్ర మానవ వనరుల మంత్రి లోకేష్ దృష్టికెళ్లినట్లు తెలిసింది. ఏం జరిగిందో పూర్తి వివరాలు పం పాలని మంత్రి పేషీ నుంచి అడిగినట్లు సమాచా రం. వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ విజయకుమార్ నాయుడును సంప్రదించగా మంగళవారం వాగ్వివాదం జరిగిన మాట వాస్తవమే. విద్యార్థి సంఘం నేత, ఫ్యాకల్టీతో మాట్లాడి విషయం తెలుసుకున్నాం. ఏదైనా సమస్య ఉంటే మా దృ ష్టికి తీసుకురావాలని సర్ది చెప్పాం. బుధవారం కూడా విద్యార్థి సంఘం నేత ప్రిన్సిపాల్‌ను కలిసినట్లు తెలిసింది. ప్రిన్సిపాల్‌తో ఇంకా మాట్లాడలేదు. అందరితో మాట్లాడి సమస్యను తెలుసుకొని తప్పు జరిగినట్లు తెలిస్తే దానికి ఏమి చేయాలో ఉన్నతాధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. కళాశాలలోని సీసీ ఫుటేజీని పరిశీలిస్తే వాస్తవ విషయాలు బయటికి వస్తాయని వర్సిటీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

ప్రభుత్వాసుపత్రిలో అరుదైన ఆపరేషన్



అత్యాధునిక పోయమ్ ఎండోస్కోపిక్ పరికరంతో ఆపరేషన్ చేస్తున్న వైద్యులు

కర్నూలు (టౌన్): కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో బుధవారం అరుదైన ఆపరేషన్ నిర్వ హించారు. ఏది తిన్నా మింగేందుకు ఇబ్బందులు పడుతున్న ఇద్దరు పేషెంట్లకు గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగం వైద్యులు విజయవంతంగా ఆపరేషన్ చేశారు. వివరాలు.. రెండేళ్లుగా జయంతి (45), బిపేంద్ర (47)కు గొంతు వద్ద నొప్పితో ఆహారం మింగేందుకు ఇబ్బందులు పడుతున్నారు. పలుచో ట్ల చూపించినా సమస్య పరిష్కారం కాలేదు. దీం తో ఈ నెల 25న కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి క్యాజువాలిటీలో చూపించుకున్నారు. రోగుల పరి స్థితిని చూసి గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగానికి తరలించారు. హెచ్‌ఓడీ జి.మోహన్ రెడ్డి ఆధ్వర్యం లో వారికి వైద్య పరీక్షలుచేసి అకలేషియా కార్డియో అనే సమస్య ఉన్నట్లు గుర్తించారు. అత్యాధునిక పోయమ్ ఎండోస్కోపిక్ పరికరంతో వారికి ఆపరే షన్ విజయవంతంగా నిర్వహించారు. చికిత్సపై యశోద ఆసుపత్రి గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు రాకేష్‌కు మార్, సీనియర్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ శం కర్ శర్మ మాట్లాడుతూ.. ఇటువంటి సమస్య అరుదుగా వస్తుందన్నారు. అన్నవాహిక కింది భాగంలో కండరం గట్టిపడినట్లు గుర్తించామ న్నారు. రాయలసీమలోనే మొట్టమొదటిసారిగా వీరికి ఎండోస్కోపి పరికరం ద్వారా ఎలాంటి కోత లేకుండా ఆపరేషన్ చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం బాధితులు కోలుకుంటున్నట్లు చెప్పారు.

మినీ గోకులాలను పరిశీలించిన పీడీ

కల్లూరు: మండల పరిధిలోని ఎ.గోకులపాడు, పర్ల గ్రామాలో పశువుల కోసం నిర్మిస్తున్న మినీ గోకుల లను డ్వామా పీడీ వెంకట రమణయ్య బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం, నాణ్యత ప్రమాణాలతో గోకులాలను నిర్మించా లన్నారు. ఆయా గోకులాలను సకాలంలో పూర్తి చేసేలా ఉపాధి సిబ్బంది రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీడీ లక్ష్మన్న, ఏపీఓ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

రగ్బీ పోటీల్లో రాణించాలి



రాష్ట్ర పోటీల్లో పాల్గొనే రగ్బీ జట్టును అభినందిస్తున్న ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య

కర్నూలు (టౌన్): గుం టూరు జిల్లా వీరగం డ్లలో ఈనెల 29వ తేదీన నిర్వహించనున్న 68వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండ ర్-17 రగ్బీ పోటీల్లో జిల్లా క్రీడాకారులు రాణించాలని ఎస్‌జీఎఫ్ అండర్-14 కార్యదర్శి గిడ్డయ్య పిలుపునిచ్చారు. రాష్ట్రపోటీల్లో పాల్గొనే క్రీడాకారులను బుధవారం స్థానిక స్పోర్ట్స్ అథారిటీ ఔట్‌డోర్ స్టేడియంలో ప్రకటిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడాకారులు వచ్చిన అవకాశాలను వినియోగించుకొని రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటాలన్నారు. క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి జిల్లాకు పతకాలు సాధిం చాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రగ్బీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు పాల్గొన్నారు.

గ్రామీణ రోడ్లపై సర్వే

- ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో పూర్తి వివరాలు

కర్నూలు(అర్బన్): జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని గ్రామీణ రోడ్లను పూర్తిస్థాయిలో సర్వే చేసి వివరాలను ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో అప్‌లోడ్ చేయాలని ప్రభుత్వం ఆదేశించినట్లు పీఆర్ పర్యవేక్షక ఇం జినీర్ ఎస్.రామచంద్రారెడ్డి తెలిపారు. ఆయన బుధవారం మాట్లాడుతూ.. జిల్లాలో 3,600 కిలోమీటర్ల మేర విలేజ్ టు విలేజ్ కనెక్టివిటీ రోడ్లు 998 ఉన్నాయన్నారు. ఈ రోడ్లన్నింటినీ ప్రస్తుతం మండల స్థాయి ఇంజినీర్లు క్షేత్ర స్థాయిలో పరిశీలించి వివరాలను నమోదు చేయాల్సి ఉందన్నారు. ఆయా ప్రాంతాల్లో ఎన్ని మట్టి రోడ్లు, ఎన్ని బీటీ రోడ్లు, ఆయా రోడ్ల పరిధిలోని ఎన్ని కల్వర్టులు ఉన్నాయి ? ప్రస్తుతం ఆయా కల్వర్టుల పరిస్థితి ఎలా ఉంది? ఇం కా ఎన్ని సంవత్సరాలు ఆయా కల్వర్టులు మన్నికగా ఉంటాయి? కూలిపో యేందుకు సిద్ధంగా ఉన్న వాటి వివరాలను నమోదు చేయాల్సి ఉందన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఈ సర్వే కొనసాగుతోందని, క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న ఇంజినీర్లు కాకి లెక్కలు చెప్పకుండా పక్కాగా వివరా లను యాప్‌లో అప్‌లోడ్‌చేయాలన్నారు. ఈ వివరాలను డిసెంబర్ 10వ తేదీ లోగా అప్‌లోడ్ చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారన్నారు. ఇప్పటివ రకు 368 రోడ్లకు సంబంధించి సర్వే పూర్తయ్యిందని, వివరాలను యాప్‌లో అప్‌లోడ్ చేసినట్లు ఎస్ఈ వెల్లడించారు.